గౌరవనీయ న్యాయమూర్తి సూరెపల్లి నందా
రిట్ పిటిషన్ నెం. 5413/2015

ఉత్తర్వు :

పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ హరేందర్ పార్షద్, మరియు ప్రభుత్వ రెవెన్యూ తరపు ప్రభుత్వ న్యాయవాదిల వాదన విన్నాను.

2. రెండవ ప్రతివాది, జారీ చేసిన ఆక్షేపిత నెం. 2671/2012, తేదీ 31.01.2015 నోటీసుకు సంబంధించిన రికార్డులను కోరుతూ రిట్ ఉత్తర్వు లేదా ఆదేశాన్ని జారీ చేయడానికి సెర్షియోరారి స్వభావంగల రిట్ ను జారీ చేయాలని కోరుతూ ప్రస్తుత రిట్ దాఖలైంది. తత్ఫలితంగా, పైన పేర్కొన్న నోటిసు మరియు అందలి కార్యకలాపాలను, అహేతుకలు చట్ట విరుద్ధం, అధికార పరిధి లేకుండా, భారత రాజ్యాంగములోని ఆర్టికల్స్ 14 మరియు 21 లను ఉల్లంఘిస్తున్నాయని మరియు ఎ.పి. భూమి హక్కులు మరియు పట్టాదారు పసుపుస్తకాల చట్టం, 1971 క్రింద నిబంధనలకు విరుద్దంగా వున్నాయని, సదరు నోటీసును రద్దు చేయండి.

3. డబ్ల్యూ.పి.నెం.5413/2015 లోని డబ్ల్యూ.ఏం.పి.నెం.7203/2015 లో 04.03.2015 న ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వు ఈ క్రింద పొందుపర్చబడింది.

"ఉత్తర్వు :

రిట్ ప్రమాణ పత్రంలో, 1977 లో తన పేరు రెవెన్యూ రికార్డు ల లో మ్యూటేషన్ తన పేరు మీద పట్టాదారు పాసు పుస్తకం మంజురు చేయిబడిందని వాదనలు; నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులు అప్పీలు ద్వారా రెండవ ప్రతివాదిని ఆశ్రయించారు. ప్రథమంగా రెండవ ప్రతివాది అటువంటి అప్పీలును సమర్థించలేరు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, రిట్ పిటిషన్ పరిష్కరించబడేవరకు రెండవ ప్రతివాది సమక్షంలో అన్ని తదుపరి కార్యకలాపాలకు మధ్యంతర నిలుపుదల ఉత్తర్వు ఉంటుంది.

పిటిషనరు తరపు న్యాయవాది, నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులకు రిజిస్టరు పోస్టు, తిరుగు రషిదూతో పాటు నోటీసులను (ఆర్ వి ఏ డి ) ఇచ్చి, అందచేసిన రుజువు దాఖలు చేయాలి.

రికార్డు పరిశీలించబడింది :

4. గద్వాల్ రెవెన్యూ డివిజనల్, కార్యాలయము, జారీ చేసిన ఆక్షేపిత నోటీసు నెం. సి/2691/2012, తేదీ 31.01.2015 ఈ ప్రకారంగా :

> "పైన పేర్కొన్న కేసు గద్వాల్ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ సమీక్షంలో 07.02.2014 తేదీ, 03.00 మధ్యాహ్నం, విచారణ కోసం వస్తున్నట్లు గమనించండి. అందువల్ల మీ క్లెయిముకు మద్దతుగా సాక్ష్యము ను ప్రవేశపెట్టడానికి చెప్పిన తేదీ మరియు సమయంలో హాజరు కావాలని సలహా ఇవ్వబడింది. అలా కానట్లయితే రికార్డు లోని సాక్ష్యాలు ఆధారంగా, విషయం పరిష్కరించబడుతుంది."

5. గద్వాల్, రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కార్యాలయానికి హరిజన్ కర్ణ మరియు హరిజన్ లాలన్న, అనగా నాలుగు మరియు ఐదవ ప్రతివాదులు, తేదీ 08.08.2012 గల ప్రాతినిధ్యం ఈ క్రింది విధంగా :

> "పైన పెర్కొన్న అంశానికి సంబంధించి మేము హరిజన్ కర్ణ తండ్రి గోకరి, వయస్సు 40 సంవత్సరాలు, హరిజన్ లాలన్న తండ్రి గోకరి వయసు 42 సంవత్సరములు, వృత్తి : వ్యవసాయ, నివాసం : కర్నూల్, జన్మ స్థలం కొడైర్ గ్రామం అని మేము మైనర్లుగా ఉన్నప్పుడు మా పెద్దలు సర్వే నెంబర్లు 155 మరియు 156 లోని భూమిని దాని యజమానికి కె.నర్సింగ్ రావ్, తండ్రి : పెద్ద సుబ్బయ్య నుండి అలాంపూర్ ఎస్.ఆర్.ఓ వద్ద క్రయిదస్తావేజీ నెం.204/1980 , 205/1980 గా నమోదైనవి మరియు క్రయ ప్రతిఫలాన్ని కూడా చెల్లించబడింది. మాపేర్ల మీద పాత పట్టాదారు పాసు పుస్తకం జారీ అయినవి. ఆ తర్వాత, కరువు కారణంగా మా కుటుంబం బ్రతుకు తెరువు కోసం కర్నూల్ వలస పోవాల్సి వచ్చిందని మా అభ్యర్థన.
>
> ప్రస్తుతం, మేము మా గ్రామానికి తిరిగి వచ్చాము, రెవెన్యూ రికార్డుల లోని మా భూమిలో పేర్లను సరి చేయాల్సిందని మరియు పట్టాదారు పాసు పుస్తకాలు మరియు హక్కు పత్రాలను జారీ చేయాల్సిందిగా అధికారులను అభ్యర్థించ్చాము, అధికారులు స్పందించుట లేదు. ప్రస్తుత భూమి పాడుబడిన స్థితిలో ఉంది. భూమిని సాగు చేయడానికి మా ఆర్థిక స్థితి బాగుగా లేదు. బ్యాంకు రుణం పొందడానికి, హక్కు పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు కావాలి, అందువలన దర్యాప్తు నిర్వహించి, ఆర్

ఓ.ఆర్. మరియు పహాణీలలో మా పేర్లను అమలు చేసి దయతో హక్కుపత్రాలు మరియు పాసుపుస్తకాలను జారీ చేయండి."

చర్య మరియు తీర్మానం :

6. నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులు 08.08.2012 నాటి రెండవ ప్రతివాదికి ఇచ్చిన నివేదనను పైన ప్రస్తుతించిన పరిశీలించినట్లయితే, సర్వే నెంబర్లు.155 మరియు 156 లోని రెవెన్యూ రికార్డులలో పేర్లను సరిదిద్దమని మరియు హక్కు పత్రము, పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయని నాల్గవ మరియు ఐదవ ప్రతివాదుల అభ్యర్థన అనేది స్పష్టంగా తెలియ చేస్తున్నది. వారు 1973 సంవత్సరం లో అంశము లోని భూమిని కొన్నట్లు మరియు 1980 లో వారి పక్షంలో క్రయ పత్రాలు రిజిస్టరు చేయబడిననేది నాల్గవ మరియు ఐదవ ప్రతివాదుల నిర్దిష్టమైన కేసు సదరు హక్కును పొందుతున్న వ్యక్తి అంశములోని ఆస్తిని పొందిన తేదీ నుండి రికార్డులు నవీకరించడానికి 90 రోజుల వ్యవధిని హక్కులు మరియు పట్టాదారు పాసు పుస్తకాలు మరియు హక్కు పత్రాల చట్టం 1971, సెక్షన్–4 స్పష్టం గా తెలుపుతుంది. ప్రస్తుత కేసులో, అంగీకరించినట్లుగా 1980 సంవత్సరం లోనే, క్రయ పత్రాలు నాల్గవ మరియు ఐదవ ప్రతివాదుల పక్షంలో అమలు చేయబడినవి, కానీ అంశములోని భూమిలో పేర్లను రెవెన్యూ రికార్డులో సరిచేయని ప్రతివాదులు 4 మరియు 5 ల పక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలు మరియు హక్కు పత్రాలు జారీ చేయమని నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులు అభ్యర్థించారు.

7. పిటిషనరు దాఖలు చేసిన కొన్ని ముఖ్యమైన పత్రాలను పరిశీలిస్తే (క్రింద సూచించిన), అంశములోని భూమికి సంబంధించి పిటిషనరు యొక్క పేరు 1997 లోనే రెవెన్యూ రికార్డులలో చోప్పించబడిందని స్పష్టంగా తెలియ చేస్తుంది. రెవెన్యూ డివిజినల్ ఆఫీసరు యొక్క 12.12.2013 రిపోర్టు తహశీల్దారు ఇటిక్యాల మండలం యొక్క 06.01.2014 మరియు సంబంధిత తహశీల్దారు యొక్క 27.05.2011 రిపోర్టు.

I) గద్వాల్ రెవెన్యూ డివిజినల్ ఆఫీసరును సంభోదిస్తూ, ఇటిక్యాల మండల తహసిల్దారు, యొక్క 12.12.2013 రిపోర్టు లోని అంశాలను పరిశీలిస్తే సర్వే నెం. 155/ఎ లో 5 ఎకరాల 6 గుంటల మేర భూమికి సర్వే నెం.156/ఎ1 లో 5 ఎకరాల 26 గూటాల మేర భూమికి మరియు అంశములోని భూమికి సంబంధించి ప్రస్తుత పిటిషినర్ల పై పట్టా వున్నదని స్పష్టంగా తెలియచేస్తుంది.

II) పేర్కొన్న ఈ వాస్తవం, ఇటిక్యాల్ మండల తహశీల్దారు 06.01.2014 తేదీ విచారణ రిపోర్టు నెం.బి/1518/2013 మళ్ళీ పునరుద్ఘాటించబడింది మరియు 06.01.2014 విచారణ రిపోర్టు ద్వారా సముచిత విధానాన్ని అనుసరించి 1997 సంవత్సరం లోనే రెవెన్యూ రికార్డులలో, పిటిషర్ల పేర్లు అమలు చేయబడినట్లు కూడా ఇది వెల్లడించింది.

III) మహబూబ్ నగరం జిల్లా, ఇటిక్యాల్ మండల కార్యలయం 27.05.2011 నెం.ఎ/1051/2011 రిపోర్టులోని విషయాలను పరిశీలన, సర్వే నెం.155/ఎ లో 5 ఎకరాల 6 గుంటల మేర భూమికి సర్వే నెం.155/ఏ ఏ లో 5 ఎకరాల 2 గుంటల మేర భూమి, మరియు సర్వే నెం.156/ఏ 1 లు 5 ఎకరాల 26 గుంటల విపత్తు మీద 15 ఎకరాల 39 గూటాల మేర భూమి యొక్క స్వాధీనము మరియు అనుభవం సంబంధించి, సంబందిత అధికారు నిర్వహించిన విచారణ అనుసారంగా సదరు పట్టా భూమి ప్రస్తుత పిటిషనరు పేరు మీద సంబందిత భూమి పై పేరు మ్యూటేషన్ చేయబడిందనియు రెవెన్యూ రికార్డులలో పిటీషినరు పేరు అమలు చేయబడినప్పటి నుండి అంశములోని భూమి పిటిషనరు అనగా శ్రీకాంత్ గౌడ్ తండ్రి ఏం రమణ గౌడ్ స్వాధీనంలోనే వెల్లడిస్తుంది.

8. 1971, ఎ.పి పట్టాదారు పాసు పుస్తకాలలో భూముల హక్కులు చట్టం లోని ()ఎ.పి.రైట్స్ ఇన్ ల్యాండ్స్ ఇన్ పట్టదార్స్ పాసు బుక్స్ చట్టం, 1971, సెక్షన్ 10(2) ప్రకారం లిమిటేషన్ యాక్ట్, 1963 (సెంట్రల్ ఎక్టు 36/1963)లోని సెక్షన్ 5 మరియు సెక్షన్లు 12 నుండి 24 ల నిబంధనలు చట్టంలోని సెక్షన్లు 3(3), 4(1), 5(5), 5(ఎ), 5(బి) నిర్దేశించినట్లుగా పొడిగింపు మరియు గణన ప్రయోజనం కోసం వర్తిస్తాయిని, ఈ కోర్టు అభిప్రాయపడుతున్నది.

9. ప్రస్తుత నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులు రెండవ ప్రతివాదిని సంభోదిస్తూ, 08.08.2012 నా నివేదనలోని అంశాల పరిశీలన, 2012 వ సంవత్సరంలో నాల్గవ ప్రతివాది మరియు ఐదవ ప్రతివాదులు గ్రామానికి తిరిగి వచ్చారని హక్కుల రికార్డును మరియు పహాణిలను అమలు చేయాలని మరియు హక్కుల పత్రము, మరియు పాస్ పుస్తకాలను ప్రస్తుత నాల్గవ మరియు ఐదవ ప్రతివాదుల కు జారీ చేయాలని అభ్యర్థన చేసినట్లు వెల్లడిస్తుంది.

10. పిటిషనరు యొక్క తేదీ 08.08.2012 నివేదనను పరిశీలించినట్లయితే అది సరైన ఫార్మెట్ లో లేదనియు మరియు దానిని సంబంధిత అధికారులు అప్పీలుగా పరిగణించబడదని స్పష్టంగా తెలుపుతుంది.

11.    27.05.2015, 12.12.2013 మరియు 06.01.2014 తేదీ అని రిపోర్టుల పరిశీలన, అనుసరించాల్సిన విధానం ద్వారా 1997 సంవత్సరంలోనే, పిటిషనరు యొక్క పేరు రెవెన్యూ రికార్డులలో అమలు జరుపబడినట్టుగా మరియు సదరు రెవెన్యూ రికార్డులలో అమలైనప్పటి తేదీ నుండి సదరు భూమి యొక్క స్వాధీనము మరియు అనుభవంలో పిటిషనరు ఉండినట్లు స్పష్టంగా తెలియ చేస్తుంది.

12.    ఎ.పి రైట్స్ ఇన్ ల్యాండ్ మరియు పట్టాదారు పాసు పుస్తకముల చట్టం, 1971 సెక్షన్లు 8(2) ప్రకారం, నాల్గవ మరియు ఐదవ ప్రతివాదులు, ఎ.పి.రైట్స్ ఇన్ ల్యాండ్ మరియు పట్టాదారు పుస్తకాల చట్టం , 1971 సెక్షన్ 8(2) కింద అర్హత గల సివిల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి, మరియు చట్టం ఈ క్రింది విధంగా చదువబడుతుంది.

> 8(2) ఏదైనా హక్కుల రికార్డులో చేయబడిన నమోదు (ఏంట్రా) చేయడం ద్వారా ఏ వ్యక్తియైన తన అధీనంలో వున్న ఏదైనా హక్కుల గురించైనా వ్యాధితుడైతే , నిర్దిష్ట పరిహారం చట్టం, 1963 (కేంద్ర చట్టం 47/1963) చాప్టర్ vi క్రింద అటువంటి హక్కును తిరస్కరించుట లేదా తిరస్కరించడానికి ఆసక్తి వున్న ఏ వ్యక్తి పైన అయినా, తన హక్కు ప్రకటన కోసం దావా మరియు హక్కుల రికార్డులో నమోదు అట్టువంటి ప్రకటనకు అనుగుణంగా సవరించబడుతుంది.

13.    పైన పెర్కున్న అన్ని వాస్తవాలు మరియు పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవటం మరియు 04.03.2015 నాటి మధ్యంతర ఉత్తర్వు ఇప్పటి వరకు అమలులో ఉండదు. అభ్యర్థించినట్లుగా స్వీకరించబడింది మరియు రెండవ ప్రతివాది జారీ చేసిన 31.01.2018 తేదీ ఆక్షేపిత నోటీసు నెం. సి/2676/2012 రద్దు చేయబడింది. అయితే ఖర్చులకు సంబంధించి ఎత్తువంటి ఉత్తర్వు లేదు.

ఇతర పిటిషన్లు ఏదైనా పెండింగులో వుంటే అవి ముగించబడతాయి.

★★★